క్లుప్తంగా

డీపీవోపై కలెక్టర్‌కు ఫిర్యాదు



కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న ఎంపీటీసీ

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని కాట్రపల్లి గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై తగు చర్యలు తీసుకోవాలని డివిజనల్ పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదంటూ సోమవారం ఎంపీటీసీ రావుల అనితవెంకట్ కలెక్టర్ గోపికి ఫిర్యాదు చేశారు. ఈవిషయంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

వీధిలైట్లు ప్రారంభం

శంకరపట్నం: మండలంలోని చింతలపల్లి గ్రామంలో సోమవారం రాత్రి వీధిలైట్లను ఎంపీటీసీ పెద్దిశ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఎంపీటీసీ నిధులతో వీధిలైట్లు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సంజీవరెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

జీపీకి అదనపు ట్రాక్టర్

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామ పంచాయతీకి అదనంగా మరో ట్రాక్టర్‌ను పంచాయతీ నిధుల నుంచి కొనుగోలు చేశారు. సోమవారం ట్రాక్టర్‌కు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహబుబ్‌పాషా పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలతో నష్టపోయిన మహిళలకు సోమవారం బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో అమెజాన్ కంపెనీ సహకారంతో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం మేనేజర్ లతప్రతాప్‌రెడ్డి, బాల వికాస కోఆర్డినేటర్ ఖాజాబీ, రజిత, మమత, లీలా తదితరులు ఉన్నారు.

పంట వివరాలు నమోదు చేయించుకోవాలి

రామడుగు: మండలంలో పత్తి పంట సాగు చేస్తున్న ప్రతి రైతు పంట వివరాలను వ్యవసాయాధికారుల వద్ద నమోదు చేయించుకోవాలని ఏఈవో అజిత్ తెలిపారు. లేదంటే పంట చేతికందిన తర్వాత అమ్ముకోవడానికి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తుందన్నారు.

కేడీసీసీబీ బ్రాంచ్ మేనేజర్‌గా దేవరాజ్



దేవరాజ్‌ను సన్మానిస్తున్న ప్రతాప్‌రెడ్డి

గన్నేరువరం: మండల కేంద్రంలోని కేడీసీసీబీ మేనేజర్‌గా దేవరాజ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని కేడీసీసీబీ నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడి బ్యాంకు మేనేజర్ ప్రవీణ్ బెజ్జంకికి బదిలీపై వెళ్లారు. వీరిని రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, రైతులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, యాళ్ల రాంరెడ్డిప పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను కలిసిన రేషన్ డీలర్లు



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న డీలర్లు

మానకొండూర్‌రూరల్: మండలంలోని వివిధ గ్రామాల రేషన్ డీలర్లు సోమవారం తహసీల్దార్ సీహెచ్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. మానకొండూర్ తహసీల్దార్‌గా రాజు ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో డీలర్లు బత్తిని రవీందర్, సర్వయ్య, ఆనందం, రమ పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్‌గా ఎవన్‌రెడ్డి



చొప్పదండి: చొప్పదండి రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం చైర్మన్‌గా మంగళపల్లి గ్రామానికి చెందిన వెల్మ ఎవన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం జరిగిన ఎన్నికల్లో వైస్ చైర్మన్‌గా దేశాయిపేటకు చెందిన వెల్మ హన్మంతరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మర్లపల్లి గ్రామానికి చెందిన అమరగొండ శ్రీనివాస్, కోశాధికారిగా సిరికొండ రాజు, సహాయ కార్యదర్శిగా నిట్టు శ్రీనివాస్ నియామకమయ్యారు. కార్యక్రమంలో డైరెక్టర్లు నర్సింహరెడ్డి, ఎల్లయ్య, రాజేందర్, శ్రీనివాస్, యాదవ రెడ్డి, రమేశ్, సత్యపాల్, సీఈవో అశోక్‌లు పాల్గొన్నారు.

నీరు వృథా అవుతున్నా పట్టించుకోరా ?



తూము నుంచి వృథాగా పోతున్న నీరు (ఇన్‌సెట్లో) చెరువు తూము

చిగురుమామిడి: మండలంలోని ఇందుర్తి–గాగిరెడ్డిపల్లి గ్రామాల మధ్య ఉన్న సంగోజిపేట చెరువు తూముకు షెట్టర్ వేయకపోవడంతో చెరువులోని నీరు వృథాగా పోతోంది. ఇరవై రోజులుగా నీరు వృథాగా పోతుండటంతో వరిపంట దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంగోజిపేట చెరువు కింద ఉన్న 535 ఎకరాల ఆయకట్టు మండలంలోని అన్ని గ్రామాల కంటే పెద్దది. చెరువు ఒకసారి నిండితే యాసంగిలో పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువు నిండి మత్తడి దూకింది. తూముకు షట్టర్ వేయాలని పలువురు రైతులు కోరుతున్నారు. విషయం సర్పంచ్, ఇతర పెద్దలకు చెప్పినా ఎవరూ స్పందించడంలేదని, నీరు వృథాగా పోతే యాసంగి సాగుకు నీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని ఆరోపిస్తున్నారు. చెరువులోని చేపపిల్లలు తూము నుంచి కింది ప్రాంతానికి తరలిపోతాయని, భారీ వర్షాలకు చెరువులు, కుంటలు నిండిన విషయం ఐబీ, రెవెన్యూ అధికారులకు తెలియజేసినప్పటికీ చెరువుల పరిస్థితి ఎలా ఉందని వారు పరిశీలించకపోవడంతో రైతుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా నీరు వృథాకాకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని రెండు గ్రామాల రైతులు కోరుతున్నారు.





హమ్మయ్యా.. దుమ్ము బాధ తప్పినట్టే

మానకొండూర్: మండలంలోని అన్నారం గ్రామంలో డబుల్ రోడ్డు పనుల్లో భాగంగా తారురోడ్డు వేస్తుండటంతో గ్రామస్తులు హమ్మయ్యా ఇక దుమ్ము బాధ తప్పినట్టేనని ఊపిరి పీల్చుకుంటున్నారు. కొన్నేళ్లుగా రోడ్డు పనుల్లో తీవ్ర అంతరాయంతో గ్రామస్తులు కంకర రోడ్డు, దుమ్ము దూళితో అనేక ఇబ్బందులు పడ్డారు. పనులు పూర్తి చేయాలని అసంపూర్తి రోడ్డుపై పలుమార్లు రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. కాగా సోమవారం తారురోడ్డు పనులు చేపట్టడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు



హుజూరాబాద్: తనిఖీ చేస్తున్న పోలీసులు

హుజూరాబాద్: పట్టణ శివారులోని కేసీ క్యాంపు వద్ద కరీంనగర్–వరంగల్ ప్రధాన రహదారిపై సోమవారం సాయంత్రం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా తనిఖీ చేశామని సీఐ రమేశ్ తెలిపారు.



మానకొండూర్: చెంజర్లలో...

మానకొండూర్: మండలంలోని చెంజర్ల శివారు లో కరీంనగర్–వరంగల్ ప్రధాన రహదారిపై పోలీసులు సాయంత్రం డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై శ్రీకాంత్ హెచ్చరించారు. హెచ్‌సీ తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



తిమ్మాపూర్: టోల్‌ప్లాజా వద్ద..

తిమ్మాపూర్: మండలంలోని రేణికుంట టోల్ ప్లాజా వద్ద సోమవారం తిమ్మాపూర్ సర్కిల్ సీఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఎల్ఎండీ పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఫింగర్ ప్రింట్ డివైస్‌లతో ఆగస్టు 15 నేపథ్యంలో తనిఖీ చేపట్టినట్లు సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐ ప్రమోద్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే ఇంటింటికీ సంక్షేమ పథకాలు



మాట్లాడుతున్న జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి

గన్నేరువరం: మానకొండూర్ నియోజకవర్గం నుంచి రసమయి బాలకిషన్‌ను ఎమ్మెల్యేగా మూడోసారి అధిక మెజార్టీతో గెలిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జెడ్పీటీసీ మాడుగుల రవీందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మాదాపూర్, ఖాసీంపేట, పారువెల్ల గ్రామాల్లో పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు, ఇన్‌చార్జీల సమావేశంలో మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇంటింటికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. అందరూ కలిసికట్టుగా రాబోయే ఎన్నికలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ మండల కోఆర్డినేటర్ బద్దం తిరుపతిరెడ్డి, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు తీగల మోహన్‌రెడ్డి, గూడెల్లి ఆంజనేయులు, సర్పంచ్ కుమ్మరి సంపత్, మానసాదేవి ఆలయ చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి, న్యాత సుధాకర్, చింతల రవి, గ్రామశాఖ అధ్యక్షుడు కర్నె చంద్రయ్య పాల్గొన్నారు.

విద్యా సామగ్రి, పండ్లు పంపిణీ



సామగ్రి అందిస్తున్న సేవా సమితి సభ్యులు

చొప్పదండి: పట్టణంలోని 14 అంగన్‌వాడీ సెంటర్లలోని చిన్నారులకు అమ్మ భగవాన్ సేవా సమితి సభ్యులు సోమవారం నోట్‌బుక్స్, పలకలు, పెన్సిల్స్, బాల్స్, అరటిపండ్లు పంపిణీ చేశారు. సేవా సమితి తరుపున ఏటా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో మల్లారెడ్డి, చంద్రకళ, ఎల్లారెడ్డి, శ్యామల, కొమురెల్లారెడ్డి, విజయ, రవీందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, గుర్రం రాజేశ్వర్‌రెడ్డి, వల్లాల కృష్ణహరి, మ్యాకల చందు, దీకొండ బాబు, తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బీమా చేసుకున్న ఆర్ఎంపీలు

రామడుగు: మండలంలోని ఆర్ఎంపీ, పీఎంపీలు మండల కేంద్రంలోని సంఘం భవనంలో సోమవారం పోస్టల్ బీమా చేసుకున్నారని ఆర్ఎంపీ, పీఎంపీల సంఘం మండల అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి బాబ్జీ, గౌరవ అధ్యక్షుడు సంజీవరెడ్డి, సత్యనారాయణ, కోశాధికారి నాగరాజు, ఉపాధ్యక్షులు తిరుపతి, రమణ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల పనితీరుపై అవగాహన



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎలక్టోరల్ సిబ్బంది

మానకొండూర్‌రూరల్: మండలంలోని ఊటూర్, వన్నారం గ్రామాల్లో సోమవారం ఈవీఎంలపై ప్రజలకు ఎలక్టోరల్ సిబ్బంది అవగాహన కల్పించారు. ఈవీఎం పనితీరు. ఓటుహక్కు వినియోగం తదితర అంశాలను వివరించారు. పద్దేనిమిదేళ్లు నిండినవారు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎలక్టోరల్ సిబ్బంది యూనిస్‌పాషా, బీఎల్‌వోలు మౌనిక, రేణుక పాల్గొన్నారు.

‘గృహలక్ష్మి’ గడువు పెంచాలని వినతి



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

రామడుగు: గృహలక్ష్మి దరఖాస్తుల గడువును పెంచాలని కోరుతూ సోమవారం బీజేపీ నాయకులు ఎంపీడీవో భాస్కర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. చాలా మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోలేకపోయారని ప్రభుత్వం వారికి కూడా అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కట్ట రవీందర్, జిట్టవేని అంజిబాబు, సత్యనారాయణాచారి, ఏల్లయ్య, శ్రీనివాసాచారి, దేవయ్య పాల్గొన్నారు.

21న మాదిగ విశ్వరూప మహాసభ



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

హుజూరాబాద్: పట్టణ శివారులోని ఓగార్డెన్‌లో 21న నిర్వహించనున్న మాదిగ విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి బచ్చలకూర వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సభకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ హాజరవుతారని తెలిపారు. సభకు విద్యార్థులు, మేధావులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు రుద్రారం రామచందర్, మారెపల్లి శ్రీనివాస్, తునికి వసంత్, దేవునూరి రవీందర్, వేల్పుల రత్నం, తడికమల్ల శేఖర్, తదితరులు ఉన్నారు.

16 నుంచి సెకండ్ ఏఎన్ఎంల సమ్మె



వినతిపత్రం అందజేస్తున్న ఏఎన్ఎంలు

జమ్మికుంట: రాష్ట్ర వ్యాప్తంగా 16 నుంచి రెండో ఏఎన్ఎంలు నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఏఐటీయూసీ అనుబంధ సంఘం, రెండో ఏఎన్ఎం సంఘం ప్రతినిధులు సాజీద, పర్వీన్, శ్యామల టౌన్ సీఐ బార్పాటి రమేశ్‌కు సమాచారం నిమిత్తం సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ... 15 రోజులుగా సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని, ప్రభుత్వం స్పందించకపోవడంతో సమ్మెకు సిద్ధమవుతున్నామని తెలిపారు. ఏఎన్ఎంల రెగ్యులరైజ్ నోటిఫికేషన్ రద్దు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్ఎం) పథకం ద్వారా సెకండ్ ఏఎన్ఎంలుగా విధులు నిర్వహిస్తున్న వారిని ఎలాంటి పరీక్షలు లేకుండా రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రెండో ఏఎన్ఎంలు సంధ్య, తిరుమల, రజిత తదితరులు పాల్గొన్నారు.

పుస్తకం ఆవిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వినోద్‌కుమార్

జమ్మికుంట: భారత దేశంలో విద్యా కమిటీలు అనే అంశంపై విద్యావేత్త, డాక్టర్ పుల్లూరి సంపత్‌రావు రచించిన పుస్తకాన్ని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, మునిపట్ల తిరుపతిరెడ్డి, టంగుటూరి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

హుజూరాబాద్: మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక మామ గందె సాంబయ్య ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్, అలాగే బీఆర్ఎస్ యువ నాయకుడు వొడితెల ప్రణవ్ పరామర్శించారు. వెంట వార్డుల కౌన్సిలర్లు, తదితరులు ఉన్నారు.

జాతీయ భావం పెంపొందించుకోవాలి

ప్రతి ఒక్కరూ జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. హుజూరాబాద్‌లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఇళ్లపై జాతీయ జెండాలను ఎగరేశారు. ఎంతోమంది త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. అమరుల ఆశయ సాధనలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, నాయకులు ఉన్నారు.

ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని వినతి

రామడుగు: చొప్పదండి నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి బీఆర్ఎస్ నుంచి టికెట్ ఇప్పించాలని మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు తడగొండ నర్సింగ్‌బాబు బోయినపల్లి వినోద్‌కుమార్‌ను కోరారు. ఈమేరకు సోమవారం వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

నియామకం



అనిల్‌కు నియామకపత్రం అందిస్తున్న రాజలింగం

గన్నేరువరం: బేడ బుడగ జంగాల సంఘం మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా గన్నేరువరానికి చెందిన టేకు అనిల్ నియామకమయ్యారు. ఈమేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింతల రాజలింగం నియామకపత్రం హైదరాబాద్‌లో సోమవారం అందజేశారు. నియోజకవర్గంలోని బుడగ జంగాల సంక్షేమానికి కృషి చేస్తూ, రాజకీయ చైతన్యం తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో టేకు జోగయ్య, అంజయ్య, గంగారాజు, రాజారాం, దుర్గప్రసాద్, అంజి, సురేశ్, అనిల్, నరేశ్, భాస్కర్, రాజు, శ్రీను పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ



నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట మాజీ సర్పంచ్ నేరెళ్ల అంజయ్యగౌడ్ తల్లి లక్ష్మీనర్సవ్వ సోమవారం అనారోగ్యంతో మృతి చెందగ ఆమె కుటుంబాన్ని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శించారు. ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వెంట పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, మండల ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

అధిష్ఠానం ఆదేశిస్తే ఎమ్మెల్యేగా పోటీ



మాట్లాడుతున్న పొనగంటి మల్లయ్య

ఇల్లందకుంట: అధిష్ఠానం ఆదేశిస్తే హుజూరాబాద్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పొనగంటి మల్లయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాజకీయ అనుభవం ఉందని, అన్నివర్గాల ప్రజలతో స్నేహపూర్వక సంబంధం ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీలో అంకితభావంతో పని చేస్తున్నానని పేర్కొన్నారు. కార్యక్రమంలో పొనగంటి సురేష్ (జెమిని), రావుల ఎల్లయ్య, రామిరెడ్డి తదితరులు ఉన్నారు.

వ్యక్తికి 14 రోజుల రిమాండ్

వీణవంక: మండలంలోని మామిడాలపల్లి గ్రామానికి చెందిన సిరిపురం శ్రీనివాస్ అనే వ్యక్తికి కోర్టు 14రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్సై ఆసిఫ్ తెలిపారు. 2014లో ఓ కేసు విషయంలో కోర్టుకు హాజరు కాలేదు. దీంతో ఎన్‌బీడబ్ల్యూ జారీ కాగా కోర్టు ఉత్తర్వుల మేరకు రిమాండ్‌కు తరలించామని ఎస్సై వివరించారు.

అంబేడ్కర్ యువజన సంఘం విలాసాగర్ అధ్యక్షుడిగా శ్రీకాంత్



నియామకపత్రం అందజేస్తున్న నాయకులు

జమ్మికుంట: మండలంలోని విలాసాగర్ గ్రామంలో తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు రత్నం మహేశ్ ఆధ్వర్యంలో సంఘం గ్రామశాఖ అధ్యక్షుడిగా రాచపల్లి శ్రీకాంత్‌ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా రాచపల్లి సుమన్, రాచపల్లి చిరంజీవి, ప్రధాన కార్యదర్శి రాచపల్లి రాజాశేఖర్, సంయుక్త కార్యదర్శులుగా రాచపల్లి గణేశ్, చంద్రగిరి కుమార్, రజినీకాంత్, కోశాధికారిగా రాచపల్లి సమ్మయ్య, కమిటీ సభ్యులు నియామకమయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బత్తుల పాండు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి మైస సాంబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాచపల్లి వంశీ పాల్గొన్నారు.

విద్యార్థులకు టీ షర్టులు పంపిణీ



హుజూరాబాద్: మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి–ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శివశక్తి ఐస్ క్రీమ్, హర్యానా హ్యాండ్లూమ్స్ ఆధ్వర్యంలో సమకూర్చిన ట్రాక్ టీ షర్ట్స్‌ను సోమవారం ఉపాధ్యాయులు విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దాతలు సర్దార్ రవీందర్‌సింగ్, ప్రేమ్‌జిత్ సింగ్, భూపేందర్‌సింగ్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.